www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం
25-01-2026

సంపుటి (Volume) : 1
సంచిక (Issue) : 1

పేజీలు : 8 వెల : 4/

Sangareddy, Medak, Siddipet



## హైపర్‌సోనిక్ యుగానికి భారత రక్షణ కవచం

మిసైల్ డిఫెన్స్‌—మూడో దశ పనులు ప్రారంభం

- భవిష్యత్ యుద్ధాలకు ముందస్తు సిద్ధత
- ప్రధాని నరేంద్ర మోడీ

2 లో



## సి-295తో భారత రక్షణ రంగంలో కొత్త యుగం

- కొనుగోలుదారుని నుంచి భాగస్వామిగా భారత్
- వడోదరాలో తయారీతో వ్యూహాత్మక మార్పు

2 లో

## ట్రంప్ యూ టర్న్!

భారత్‌పై అమెరికా సుంకాలు తగ్గే అవకాశాలు



- ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్‌లపై పున ర్విచారణ
- రష్యా చమురు కొనుగోళ్ల తగ్గం పడమే కారణం
- అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు

2 లో



## శ్రీనగర్ దాల్‌గేట్‌లో గెస్ట్‌హౌస్‌కు భారీ అగ్నిప్రమాదం

మూడు అంతస్తుల భవనంలో అకస్మాత్తుగా మంటలు

షార్ట్ సర్క్యూట్ కారణమేనని ప్రాథమిక అంచనా

ఒకరికి గాయాలు.. ప్రాణనష్టం లేదు

3 లో



## వర్షాన్ని లెక్కచేయని భారత సైన్యం

కర్తవ్యపథ్‌పై మెకానైజ్ దళాల శక్తివంతమైన ప్రదర్శన

గణతంత్ర దినోత్సవ ఫుల్ డ్రస్ రిహార్సల్‌లో యుద్ధసిద్ధతకు నిదర్శనం

3 లో




# టీ-హబ్ స్టార్టప్‌లకే అంకితం

- ప్రత్యేకత, లక్ష్యం దెబ్బతినేలా ఎలాంటి మార్పులు చేయరాదు
- ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు భంగం కలగనివ్వొద్దు
- అద్దె కార్యాలయాల తరలించాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- అమెరికా పర్యటనలో సీఎం.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఫోన్లోనే సమీక్ష

సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి : టీహబ్‌ను పూర్తిగా స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మార్చుతున్నట్లు వస్తున్న వార్తలపై సీఎం వెంటనే స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని స్పష్టంగా సూచించారు. స్టార్టప్‌లకు ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా ఏర్పాటు చేసిన టీహబ్ లో ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉండకూడదని సీఎం తేల్చిచెప్పారు. టీహబ్ ప్రత్యేకత, లక్ష్యం దెబ్బతినేలా ఎలాంటి మార్పులు చేయరాదని, అలాంటి ఆలోచనలు ఉంటే వెంటనే విరమించుకోవాలని ఆదేశించారు. ప్రపంచ స్థాయిలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ దృష్టికోణానికి టీహబ్ కీలకమని సీఎం పేర్కొన్నారు. స్టార్టప్‌ల వృద్ధి, ఆవిష్కరణలకు అనుకూల వాతావరణం కొనసాగించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

## సింగరేణి సైట్ విజిట్ నిబంధన కొత్తది కాదు



భట్టి విక్రమార్క స్పష్టం

- తప్పుడు ప్రచారాలకు చెక్ పెట్టిన ఉప ముఖ్యమంత్రి
- 2018 నుంచే అమల్లో ఉన్న విధానంపై ఆధారాలతో వివరణ
- దేశవ్యాప్తంగా అనేక సంస్థల్లో ఇదే విధానం అమల్లో ఉందని వెల్లడి

2 లో



బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లకు

# కేటీఆర్ లీగల్ నోటీసులు

నిరాధార ఆరోపణలపై తీవ్ర చర్యలకు హెచ్చరిక

ఐదు రోజుల్లో స్పందించకపోతే సివిల్, క్రిమినల్ కేసులు

రాజకీయ కక్షతో పరువు నష్టం కలిగించారన్న కేటీఆర్

హైదరాబాద్, జనవరి 24 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు తనపై మరియు తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ లకు విడివిడిగా లీగల్ నోటీసులు పంపించారు. నోటీసు అందిన ఐదు రోజుల్లోగా స్పందించని పక్షంలో సివిల్, క్రిమినల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

2 లో

కంటోన్మెంట్‌ను జీహెచ్‌ఎంసీలో

## విలీనం చేయాలి



- ఎమ్మెల్యే గణేష్ దీక్షకు మంత్రి పొంగులేటి ప్రభాకర్ మద్దతు
- కేంద్రానికి లేఖలు.. తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్
- వివక్షకు ముగింపు పలకాలని పిలుపు

3 లో

## ధరణి అక్రమాలన్నీ త్వరలో బయటపెడతాం

సిద్దిపేట, సిరిసిల్లలో ఫోరెన్సిక్ ఆడిట్‌తో అక్రమాల గుర్తింపు



- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్
- ధరణి లోపాలుగల వల్లే రిజిస్ట్రేషన్ అవకతవకలు
- మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన

2 లో



# వేడెక్కిన పుర రాజకీయం!

3 లో

టికెట్ ప్రయత్నాల్లో ఆశావహులు

గెలుపు గుర్రాలపై ప్రధాన పార్టీల దృష్టి

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) : మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో బల్దియా రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్ అనుకూలించిన అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు. ఇప్పటికే ఆయా వార్డుల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని అనధికారికంగా ప్రచారం సైతం షురూ చేశారు. పార్టీల సింబల్ ఆధారంగా ఎన్నికలు జరగనుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల తరపున టికెట్ దక్కించుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల ఎంపికపై దృష్టి సారించాయి. ఆయా వార్డుల్లో ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తూ ప్రజాబలం, సేవాగుణం, గెలిచే అవకాశాలున్న వారి ఎంపికకు కసరత్తు చేస్తున్నాయి. దీంతో షెడ్యూల్కు ముందే పుర రాజకీయం కాక పుట్టిస్తోంది.

## నాంపల్లిలో అగ్ని ప్రమాదం

ప్రమాదంపై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

ఫర్నిచర్ షాపులో ఎగిసిపడిన మంటలు..

సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు

జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్ష

పూర్తి నివేదిక ఇవ్వాలని డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు ఆదేశం

3 లో





2 లో

## మహిళా శక్తే తెలంగాణ అభివృద్ధి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

42 సంఘాలకు రూ.11.29 లక్షల జంబో చెక్కు అందజేత

రూ.7.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి మహిళా శక్తే తెలంగాణ అభివృద్ధి అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని రాయికల్ మున్సిపల్ పరిధిలో మహిళా స్వశక్తి సంఘాల ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 42 మహిళా సంఘాలకు రూ.11,29,571 విలువైన జంబో చెక్కును అందజేశారు.

## ఆడ బిడ్డ పుట్టిందని కోడలికి నిప్పు

నిద్రలోనే తల్లీ—బిడ్డను సజీవ దహనానికి యత్నం

మంటల నుంచి తప్పించుకున్న నవజాత శిశువు, తల్లి

ఘటనపై మామ అరెస్ట్, దర్యాప్తు కొనసాగింపు

2 లో



3 లో

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ

అధికార—ప్రతిపక్షాలకు గట్టి సవాల్

నిబద్ధత గల యువతకే టికెట్లు

ఖమ్మంలో మీడియా సమావేశం

తెలుగు దినపత్రిక

RNI:TGTEL/26/A0381

www.siridaily.com

సిరి People's Voice వార్తపత్రిక

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

విలేకరులు కావలెను

సంవత్సర కాలంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో నేడు తెలంగాణ వ్యాప్తంగా ప్రచురితమయ్యే ఎన్నో సంచలనాత్మక కథనాలను ప్రచురించిన సిరి దిన పత్రికకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను.

కొత్త, పాత అని తేడా లేకుండా నిర్భయంగా, నిర్మోహమాటంగా అవినీతి, అభివృద్ధి పై ప్రజా కోణంలో ధైర్యంగా వార్తలు రాయగలిగే విలేకరులకు అవకాశం.

epaper.siridaily.com

ఫోన్ నెం : 99897 78881, 7702344303, 9697 88 99 22

## సింగరేణి సైట్ విజిట్ నిబంధన

# కొత్తది కాదు

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** సింగరేణి కాలరీస్ కంపెనీలో అమలవుతున్న సైట్ విజిట్ నిబంధనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఈ నిబంధన సింగరేణిలో మాత్రమే ఉందన్నది, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా ప్రవేశపెట్టిందన్నది పూర్తిగా అవాస్తవమని ఆయన తేల్చి చెప్పారు. సింగరేణిలో సైట్ విజిట్ విధానం 2018 నుంచే అమల్లో ఉందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థ సీఎంపీడీఐఎల్ సూచించిన టెండర్ నిబంధనల మేరకు అప్పటి నుంచే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా తన వద్ద ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరహా సైట్ విజిట్ నిబంధనలు దేశ వ్యాప్తంగా అనేక ప్రముఖ సంస్థల్లో ఎన్నేళ్లుగా అమల్లో ఉన్నాయని భట్టి వివరించారు. ఎన్ఎండీసీ, ఐఐటీలు, ఐఐఎంలు, డిఫెన్స్, ఫైనాన్స్ విభాగాలు, గుజరాత్ ప్రభుత్వ రంగ సంస్థలు సహా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ఈ విధానం సాధారణ ప్రక్రియగా



కొనసాగుతోందని తెలిపారు. సత్యాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించిన భట్టి విక్రమార్క, వాస్తవాలను పరిశీలించకుండా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఆధారాలతోనే తాను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నానని, నిజాలను ప్రజల ముందు ఉంచడమే తమ బాధ్యతని ఆయన స్పష్టం చేశారు.



## బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లకు

# కేటీఆర్ లీగల్ నోటీసులు

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు తనపై మరియు తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ లకు విడివిడిగా లీగల్ నోటీసులు పంపించారు. నోటీసు అందిన ఐదు రోజుల్లోగా స్పందించని పక్షంలో సివిల్, క్రిమినల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రతిష్టను దెబ్బ తీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా ఈ ఇద్దరు నేతలు వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తీవ్రంగా పరిగణించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు పంపిన నోటీసులో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఆయన చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా వేల కోట్ల రూపాయలు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ జనవరి 23న ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం కేసు నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహా ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని నోటీసులో పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీ ధర్మపురి అరవింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తీవ్రంగా తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేయడం వంటి ఆరోపణలు అక్షేపణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణలో కీలక పాత్ర పోషించిన మాజీ మంత్రి అయిన కేటీఆర్‌పై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ ఇద్దరు ఎంపీలు తమ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, ఎలాంటి షరతులు లేకుండా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో డిమాండ్ చేశారు. ఐదు రోజుల్లోగా స్పందించని పక్షంలో న్యాయపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిత్వ హననానికి పాల్పడితే చట్టపరమైన మూల్యం తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఆడ బిడ్డ పుట్టిందని కోడలికి నిప్పు

### నిద్రలోనే తల్లీ–బిడ్డను సజీవ దహనానికి యత్నం
### మంటల నుంచి తప్పించుకున్న నవజాత శిశువు, తల్లి
### ఘటనపై మామ అరెస్ట్, దర్యాప్తు కొనసాగింపు

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** ఆడపిల్లకు జన్మనిచ్చిందన్న కారణంతో మామ అత్యంత కిరాతకానికి పాల్పడ్డ ఘటన ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో కలకలం రేపింది. నిద్రిస్తున్న కోడలిపై, ఆమె పసికందుపై పెట్రోల్ పోసి సజీవ దహనానికి యత్నించాడు. అయితే అప్రమత్తమైన ఆ మహిళ తన నవజాత శిశువుతో కలిసి మంటల నుంచి తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. దమర్‌పూర్ గ్రామానికి చెందిన సుశాంత్ రాయ్‌కు, నిశ్చింతకోయిలి బలిపాడు గ్రామానికి చెందిన సుస్మితకు ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. సుశాంత్‌కు గత వివాహం ద్వారా ఇప్పటికే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల సుస్మిత మరో ఆడపిల్లకు జన్మనివ్వడం కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంపై ఆగ్రహించిన 75 ఏళ్ల మామ ప్రఫుల్లా రాయ్, సమీప గ్రామం నుంచి పెట్రోల్ తెచ్చి రాత్రివేళ బిడ్డతో కలిసి మంచంపై నిద్రిస్తున్న సుస్మితపై పోసి నిప్పంటించాడు. అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో మేల్కొన్న సుస్మిత, తన పసికందును ఎత్తుకుని ఇంటి నుంచి బయటకు పరుగెత్తి ప్రాణాలు కాపాడుకుంది. అనంతరం ఆ రాత్రంతా బిడ్డతో కలిసి బయటే గడిపినట్లు వెల్లడైంది. మంటల్లో ఇంట్లోని వస్తువులన్నీ పూర్తిగా కాలిపోయాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్తితిని అదుపులోకి తీసుకున్నారు. ఆడపిల్ల పుట్టిన పుటీ నుంచి సుస్మితను భర్త, మామ వేధిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. తల్లీ-బిడ్డను సజీవ దహనానికి యత్నించిన మామ ప్రఫుల్లా రాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# ట్రంప్ యూ టర్న్!

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** భారత్‌పై అమెరికా అధ్యక్షుడు విధించిన భారీ టారిఫ్‌లను తగ్గించే యోచనలో అగ్రరాజ్యం ఉన్నట్లు సంకేతాలు వెలువడ్డాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తున్న కారణంగా అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు విధించారు. అనంతరం ప్రతీకార సుంకాలను కూడా కలిపి మొత్తం 50 శాతం టారిఫ్‌లు అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వల్ల భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులు, సేవలపై తీవ్ర ప్రభావం పడింది. ట్రంప్ ప్రభుత్వ హయాంలో భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 50 శాతం వరకు సుంకాలు వసూలు చేయడంతో ఎగుమతిదారులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఈ సుంకాల అంశం రెండు దేశాల వాణిజ్య సంబంధాల్లో కీలక అంశంగా మారింది. అయితే, ఇటీవల భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించిన నేపథ్యంలో పరిస్థితి మారుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంతో అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇది భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు. ఈ అంశంపై అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. భారత్ వైఖరిలో వచ్చిన మార్పులను అమెరికా గమనిస్తోందని, వాటి ప్రభావంతో



టారిఫ్‌లపై పునర్విచారణ చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. సుంకాల తగ్గింపు జరిగితే రెండు దేశాల మధ్య వాణిజ్యం మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# ధరణి అక్రమాలన్నీ త్వరలో బయటపెడతాం

### సిద్దిపేట, సిరిసిల్లలో ఫోరెన్సిక్ ఆడిట్‌తో అక్రమాల గుర్తింపు
### త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్
### ధరణి లోసుగుల వల్లే రిజిస్ట్రేషన్ అవకతవకలు
### మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి :** ధరణి పోర్టల్‌ను అడ్డు పెట్టుకుని జరిగిన అక్రమాలన్నింటినీ త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌లోని లోసుగులను ఆసరా గా చేసుకొని ప్రభుత్వ భూములను కాజేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్మును దారి మళ్లించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను కుట్రపూరితంగా ప్రవేశపెట్టడం వల్లే అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని మంత్రి విమర్శించారు. దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించామని తెలిపారు. ఈ ఆడిట్‌లో అనేక అవినీతి వ్యవహారాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ నివేదిక ఆధారంగా మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ చేపడతామని ప్రకటించారు. ఈరోజు డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ధరణి పోర్టల్ అక్రమాలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు, ఎవరి పాత్ర ఎంత, తెర వెనుక ఎవరైనా ఉన్నారా, రెవెన్యూ అధికారుల పాత్ర ఉందా వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక నివేదికను పరిశీలించిన అనంతరం మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైన తర్వాత మొత్తం 52 లక్షల లావాదేవీల్లో 35 లక్షల లావాదేవీలను పరిశీలించగా, ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు గుర్తించినట్లు తెలిపారు. విచారణ అనంతరం 1,109 డాక్యుమెంట్లకు సంబంధించిన సుమారు నాలుగు కోట్ల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందని కమిటీ సభ్యులు వెల్లడించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉండగా, ప్రతిపక్ష నేతలు ఎవరో వెయ్యి కోట్లు, మరెవరో పది వేల కోట్ల అవినీతి అంటూ ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇదిలా ఉండగా, జనవరి 25న ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో శిక్షణ పొందిన మరో రెండు వేల మంది సర్వేయర్లకు లైసెన్సులు అందజేస్తామని తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మందికి లైసెన్సులు జారీ చేసినట్లు పేర్కొంటూ, ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలోని నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని స్పష్టం చేశారు.



## హైపర్‌సోనిక్ యుగానికి భారత రక్షణ కవచం

### మిసైల్ డిఫెన్స్–మూడో దశ పనులు ప్రారంభం
### భవిష్యత్ యుద్ధాలకు ముందస్తు సిద్ధత
### ప్రధాని నరేంద్ర మోడీ

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** భవిష్యత్ యుద్ధాల స్వరూపం పూర్తిగా మారుతున్న తరుణంలో, భారత్ తన రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. రెండు వేల ఇరవై ఆరు జనవరిలోనే మూడో దశ బాలిస్టిక్ క్షిపణి నిరోధక వ్యవస్థపై అధికారికంగా పనులు ప్రారంభమయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వెల్లడించింది. ఇది ఇప్పటికే ఉన్న వ్యవస్థలకు కొనసాగింపు కాదు... పూర్తిగా కొత్తగా రూపకల్పన చేసిన అధునాతన రక్షణ కవచం. ఈ కొత్త వ్యవస్థలో రెండు ప్రత్యేక రక్షణ మార్గాలను ఒకేసారి అభివృద్ధి చేస్తున్నారు. ఒకటి హైపర్‌సోనిక్ క్షిపణుల ముప్పును ఎదుర్కొనే అధునాతన నిరోధక వ్యవస్థ. రెండోది దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకునే శక్తివంతమైన రక్షణ వ్యవస్థ. ఇవి ఇప్పటి వరకు అభివృద్ధి చేసిన పాత తరహా క్షిపణి నిరోధక నమూనాలకు మించిన సాంకేతిక స్థాయిలో రూపొందుతున్నాయని రక్షణ వర్గాలు చెబుతున్నాయి. మూడో దశ క్షిపణి నిరోధక వ్యవస్థకు సంబంధించిన తొలి పరీక్షలు రెండు వేల ముప్పై దశక ప్రారంభంలో నిర్వహించాలన్న లక్ష్యంతో పరిశోధనలు కొనసాగుతున్నాయి. వేగం, ఎత్తు, దిశలను క్షణాల్లో మార్చగల హైపర్‌సోనిక్ ఆయుధాల నేపథ్యంలో, భారత్ రాబోయే యుద్ధాలకే ఇప్పుడే సిద్ధమవుతున్నట్టు ఈ ప్రాజెక్ట్ స్పష్టం చేస్తోంది. దేశ రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ డీఆర్‌డీఓ నేతృత్వంలో సాగుతున్న ఈ కార్యక్రమం, భారత్ రక్షణ విధానంలో ఆధారపడే సితి నుంచి స్వయం సమృద్ధి దిశగా సాగుతున్న ప్రయాణానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతిఘాతం మాత్రమే శక్తి కాదని, ఎప్పటికీ అసురక్షితంగా మారకుండా ఉండే సామర్థ్యమే నిజమైన బలమన్న దృక్పథంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నట్టు ప్రధాని మోదీ స్పష్టం చేస్తున్నారని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సి–295తో భారత రక్షణ రంగంలో కొత్త యుగం

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి :** భారత రక్షణ రంగంలో చారిత్రక మలుపుగా నిలిచే పరిణామం చోటు చేసుకోనుంది. 'మేడ్ ఇన్ ఇండియా'లో తొలి సైనిక రవాణా విమానంగా సి-295 2026 సెప్టెంబర్ నాటికి గుజరాత్‌లోని వడోదరా నుంచి రోల్‌అవుట్ కానుంది. ఇది కేవలం ఒక విమానం తయారీ కాదు.. భారత్‌ను రక్షణ కొనుగోలుదారుని స్థాయి నుంచి గ్లోబల్ డిఫెన్స్ భాగస్వామిగా మార్చే వ్యూహాత్మక అడుగు. దశాబ్దాలుగా సైనిక రవాణా విమానాల విషయంలో దిగుమతులపై ఆధారపడిన భారత్, తొలిసారి దేశీయంగా భారీ స్థాయిలో తయారీకి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు టెక్నాలజీ బదిలీ లేకుండా, పూర్తిస్థాయి తయారీ జరగని పరిస్థితి నుంచి భారత్ బయటపడుతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్లోబల్ ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌లో భారత్ శాశ్వతంగా స్థానం సంపాదిస్తోంది. పర్వత ప్రాంతాలు, దీవులు, సముద్ర పరిధుల్లో వేగవంతమైన సైనిక మోహరింపుకు గాలి మార్గ రవాణా కీలకంగా మారుతున్న తరుణంలో, స్వదేశీంగా విమానాలను తయారు చేయడం, నిర్వహించడం భారత్ నిరోధక శక్తిని మరింత బలపరుస్తుంది. సరఫరా అంతరాయాలను ఆయుధంగా మార్చే పొరుగుదేశాల వ్యూహాలకు ఇది గట్టి సమాధానంగా నిలవనుంది. ముఖ్యంగా పాకిస్థాన్ వంటి దేశాలతో ఉన్న భౌగోళిక సవాళ్ల నేపథ్యంలో ఈ సామర్థ్యం వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎయిర్‌బస్ భాగస్వామ్యంతో తయారవుతున్న సి-295 విమానం, అసెంబ్లీ స్థాయి నుంచి సార్వభౌమ తయారీ సామర్థ్యానికి భారత్ అడుగుపెట్టిన సంకేతం. ఆధారపడే స్థితి నుంచి ప్రభావాన్ని సృష్టించే స్థాయికి చేరుతున్న భారత రక్షణ రంగానికి ఇది మైలురాయిగా నిలవనుంది.

# మహిళా శక్తే తెలంగాణ అభివృద్ధి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
### మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ
### 42 సంఘాలకు రూ.11.29 లక్షల జంబో చెక్కు అందజేత
### రూ.7.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** జగిత్యాల జిల్లాలోని రాయికల్ మున్సిపల్ పరిధిలో మహిళా స్వశక్తి సంఘాల ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్లతో కలిసి 42 మహిళా సంఘాలకు రూ.11,29,571 విలువైన జంబో చెక్కును అందజేశారు. అదేవిధంగా రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, డ్రైనేజీ వ్యవస్థ, రిటైనింగ్ వాల్, పార్క్, ఓపెన్ జిమ్ తదితర ఐదు రకాల అభివృద్ధి పనులకు రూ.7.20 కోట్ల అంచనాతో భూమి పూజ, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో మహిళా సోదరీమణుల సంక్షేమం కోసం వడ్డీ రహిత రుణాలు అందించడం సంతోషకరమని అన్నారు. మహిళల ఆశీర్వాదంతో ప్రజాపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 'ఇందిరా మహిళా శక్తి' ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సౌర విద్యుత్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలు, వ్యాపార అవకా



శాలు కల్పించడం వంటి పథకాలు మహిళల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మహిళాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల నైపుణ్యాభివృద్ధి, సమావేశాల కోసం రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రాయికల్ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మున్సిపాలిటీకి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో మహిళలు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేయగా, వడ్డీ లేని రుణాలు అందించినందుకు మహిళలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# వేడెక్కిన పుర రాజకీయం!

## - టికెట్ ప్రయత్నాల్లో ఆశావహులు - గెలుపు గుర్రాలపై ప్రధాన పార్టీల దృష్టి



**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో బల్దియా రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్ అనుకూలించిన అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు. ఇప్ప టికే ఆయా వార్డుల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని అనధికారికంగా ప్రచారం సైతం షురూ చేశారు. పార్టీల సింబల్ ఆధారంగా ఎన్నికలు జరగనుండ టంతో ప్రధాన రాజకీయ పార్టీల తరపున టికెట్ దక్కించుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల ఎంపికపై దృష్టి సారించాయి. ఆయా వార్డుల్లో ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తూ ప్రజాబలం, సేవాగుణం, గెలిచే అవకాశాలున్న వారి ఎంపికకు కసరత్తు చేస్తున్నాయి. దీంతో షెడ్యూల్కు ముందే పుర రాజకీయం కాక పుట్టిస్తోంది.

### సతి లేకుంటే పతి..

ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లు పలువురు మాజీ కౌన్సిలర్లకు నిరాశ మిగిల్చాయి. రిజర్వేషన్లు తారుమారు కావడంతో కొందరికి పోటీకి అవకాశం లేకుండా పోయింది. ఇలాంటి వారిలో పలువురు పక్క వార్డుల నుంచి బరిలో దిగాలని భావిస్తున్నారు. అక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. మరి కొన్నిచోట్ల మహిళలకు రిజర్వు కావడంతో తమ సతులను పోటీ చేయించాలని పతులు యోచిస్తున్నారు. సామాజికవర్గం పరంగా రిజర్వేషన్ అనుకూలించకసతి, పతి ఇద్దరూ పోటీ చేసే అవకాశం లేనటువంటి వారు నిరాశలో మునిగిపోయారు. ఆయా వార్డుల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులు అలాంటి మాజీ కౌన్సిలర్లను ఆశ్రయిస్తున్నారు. వారి మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈసారి తమకు అండగా నిలువాలని కోరుతూ వారిని ప్రసన్నం చేసుకునేపనిలో పడ్డారు.

### రాజకీయ పార్టీల దృష్టి

మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ తో పాటు ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. హస్తం పార్టీలో ఎన్నికల జోష్ నెలకొంది. రెండు రోజులుగా ఆశావహుల నుంచి ఆ పార్టీ ముఖ్య నేతలు దరఖాస్తులు స్వీకరించారు. మరోవైపు బీఆర్ఎస్ తన దూకుడును ప్రదర్శిస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశావహులు వందల స్థాయిలో దరఖాస్తులు సమర్పించారు. ఇందులో 1:2 నిష్పత్తితో కూడిన జాబితాను అధిష్టానానికి పంపించనున్నారు. వారిపై పార్టీ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించనుంది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆ పార్టీ తరపున పోటీ చేయాలని భావిస్తున్న వారు నేరుగా జిల్లా అధ్యక్షుడిని కలిసి టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. బిజెపి మాత్రం అభ్యర్థుల వేటలో పడినట్లు సమాచారం. పలుచోట్ల సరియైన అభ్యర్థులు లభించకపోవడంతో ఇతర పార్టీల్లో టికెట్ లభించని వారిని ఆహ్వానించడానికి వేచి చూస్తోంది. ఇలా మూడు పార్టీలు ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికే కీలకమైనందున గెలుపు గుర్రాలపై ప్రత్యేక దృష్టి సారించాయి. క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నాయి. ప్రజాబలం, ప్రజలతో మమేకమయ్యే తత్వం, సేవాభావం వంటి అంశాలతో పాటు ఇతర విషయాలను పరిగణలోకి తీసుకుంటున్నాయి. మరోవైపు పార్టీ టికెట్ దక్కితే సరే లేదంటే మరో పార్టీలోకి చేరడం, అదీ కుదరకుంటే ఇండిపెండెంట్గానైనా బరిలో నిలువాలని పలువురు భావిస్తున్నారు.

### ప్రత్యేక ప్లెక్సీలతో ప్రచారం

ఎన్నికల బరిలో ఉండాలని భావిస్తున్న ఆశావహులు ఇప్పటికే వార్డుల్లో తమ పార్టీ ముఖ్యనేతలతో పాటు తమ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో పాటు వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రాం వంటి సోషల్ మీడి యాలోనూ పోస్టులు పెడుతూ ఫలానా వార్డు అభ్యర్థిని తానేనని చెప్పుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఇది వరకు తాము చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, కాలనీల్లో చేపట్టిన పనులను అందులో పోస్ట్ చేస్తున్నారు. ఇలా నోటిఫికేషన్కు ముందే ఎన్నికల అనధికార ప్రచారం కొనసాగిస్తున్నారు.



# నాంపల్లిలో అగ్ని ప్రమాదం

**(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)** నాంపల్లి స్టేషన్ రోడ్‌లోని ఫర్నిచర్ మాల్‌లో శనివారం చోటు చేసుకున్న భారీ అగ్నిప్రమాదంపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారి భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై మంత్రి హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి అగ్నిప్రమాదానికి గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ ఇంకా పొగ కొనసాగుతున్న నేపథ్యంలో, సహాయక చర్యలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. పోలీస్, ఫైర్ శాఖ అధికారుల సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. అగ్నిప్రమాదంలో చిక్కుకున్న వారిని త్వరగా బయటకు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని అధికారులకు మంత్రి స్పష్టంగా సూచించారు. ఘటనాస్థలంలో అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, సహాయక సిబ్బందికి పూర్తి మద్దతు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్‌తో కూడా మంత్రి పొంగులేటి మాట్లాడారు. తక్షణమే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించాలని, అగ్నిప్రమాదంపై పూర్తి నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని ఆయన ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు భద్రతే అత్యంత ప్రాధాన్యత అని మంత్రి మరోసారి స్పష్టం చేశారు.



# శ్రీనగర్ దాల్‌గేట్‌లో గెస్ట్‌హౌస్‌కు భారీ అగ్నిప్రమాదం

మూడు అంతస్తుల భవనంలో అకస్మాత్తుగా మంటలు
షార్ట్ సర్క్యూట్ కారణమేనని ప్రాథమిక అంచనా
ఒకరికి గాయాలు.. ప్రాణనష్టం లేదు

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** శ్రీనగర్‌లోని దాల్‌గేట్ తీరాన ఉన్న గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక దళ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ కమాండ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, 'దాల్ ఫాగ్' అనే మూడు అంతస్తుల గెస్ట్‌హౌస్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. అగ్నిప్రమాదం కారణంగా భవనానికి భారీగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. అగ్నిమాపక సిబ్బంది తక్కువ సమయంలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చారని అధికారులు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తేలినప్పటికీ, పూర్తి స్థాయిలో అగ్నిప్రమాదానికి గల కారణాలపై ఇంకా విచారణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఒకరికి గాయాలైనట్టు నిర్ధారణ కాగా, పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. అదేవిధంగా, అక్కడ ఎలాంటి మృతదేహాలు లేదా ఇతర మండే పదార్థాలు ఉన్నాయా అనే అంశాలపై ప్రత్యేక డాగ్ స్క్వాడ్ టీం ద్వారా పరిశీలన చేపట్టనున్నట్లు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అధికారులు తెలిపారు.



# పాలిటెక్నిక్ కళాశాలకు ఫర్నిచర్ అందజేత

- మేనేజింగ్ డైరెక్టర్ జయమురుగన్ ప్రకాష్

**శివంపేట్ జనవరి 24 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గోమారం పాలిటెక్నిక్ కళాశాలకు ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భాగంగా గోమారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అవసరమైన కుర్చీలు మరియు ఆఫీస్ ఫర్నిచర్, కంప్యూటర్ కుర్చీలు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం డి జయమురుగన్ ప్రకాష్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామని, వారు భవిష్యత్తుకు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జి రామ్ కుమార్, జే మనోహర్, మల్లికార్జున రెడ్డి, ధరణి శ్రీనివాస్, రాజేంద్ర పాల్గొన్నారు. ఫర్నిచర్ అందజేసినందుకు ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకార కొనసాగించాలని పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆకాంక్షించారు.



# వర్షాన్ని లెక్కచేయని భారత సైన్యం

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి :** భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారత సైన్యం తన యుద్ధసిద్ధతను మరోసారి ప్రపంచానికి చాటింది. జనవరి 23న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ-2026 ఫుల్ డ్రస్ రిహార్సల్ సందర్భంగా భారత సైన్యం మెకానైజ్డ్ దళాలు కార్తవ్య పథ్‌పై శక్తివంతమైన బాటిల్ అరే ఫార్మేషన్‌లో కదిలి అద్భుత ప్రదర్శన ఇచ్చాయి. వేగం, సమన్వయం, ప్రాణాంతక ఖచ్చితత్వం కలగలిపిన ఈ కవాతు భారత సాయుధ దళాల ఆధునిక యుద్ధ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది. ట్యాంకులు, కవచ వాహనాలతో కూడిన మెకానైజ్డ్ కాలమ్స్ క్రమబద్ధంగా ముందుకు సాగుతూ, భవిష్యత్ యుద్ధాలకు భారత్ ఎంత సిద్ధంగా ఉందో స్పష్టంగా చూపించాయి. కార్తవ్యపథ్పై జరిగిన ఈ ప్రదర్శన, మారుతున్న యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా భారత సైన్యం సాంకేతికంగా ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రతిబింబించింది. వాతావరణ ప్రతికూలతల మధ్య కూడా ప్రణాళికాబద్ధంగా కదలడం, ఆపరేషనల్ సమన్వయం నిలబెట్టుకోవడం సైన్యం క్రమశిక్షణను చాటింది. గణతంత్ర దినోత్సవం 2026 వేడుకలకు ముందుగా జరిగిన ఈ రిహార్సల్, భారత రక్షణ శక్తి యుద్ధానికి సిద్ధంగానే కాకుండా భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా ముందుచూపుతో సిద్ధమై ఉందన్న సందేశాన్ని ఇచ్చింది.

# పాఠశాలకు నిరంతర సహకారం అందిస్తా

- గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి
- విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేసిన సర్పంచ్



**వెల్దుర్తి,జనవరి 24, (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం హస్తాల్‌పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సీతారాం ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సీతారాం మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా కీలకమని పేర్కొన్నారు. క్రీడలలో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగడమే కాకుండా నాయకత్వ గుణాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. పాఠశాల స్థాయిలోనే క్రీడలకు సరైన ప్రోత్సాహం లభిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలోని పిల్లలు చదువులోనే కాకుండా క్రీడారంగంలోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యా మరియు క్రీడా కార్యక్రమాలకు నిరంతరం సహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పెద్ద గొట్టిముక్కలలో నీటి సమస్య లేకుండా చేస్తా

**శివంపేట్ జనవరి 24 ( సిరి న్యూస్):** శివంపేట్ మండలంలోని పెద్దగొట్టిముక్కుల గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చేస్తామని సర్పంచ్ మోకాళ్ల నవీన్ అన్నారు. గ్రామంలోని 5వ వార్డులో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంచినీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం మంచినీటి బోరును వేయించడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ.. గ్రామస్థుల అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు రానియ్యబోమని, గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సులోచన ధర్మారెడ్డి, సెగూరి మహేష్ గౌడ్, మాజీ డైరెక్టర్ అల్లాడి వీరేశం, ఉపసర్పంచ్ అల్లాడి ఆంజనేయులు, వాకిటి వీరారెడ్డి, లాలోళ్ల నవీన్, బింగి కృష్ణ, బేరి సాయికుమార్, మోకాళ్ల హరీష్, గుండ లక్ష్మణ్, చెత్రి మల్లమ్మ, మంత్రి వైష్ణవి, చాకలి లక్ష్మీ, చెగూరి లత, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.




# కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలి



**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** కంటోన్మెంట్ ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ చేపట్టిన దీక్షకు రాష్ట్ర మంత్రి పొంగులేటి ప్రభాకర్ మద్దతు ప్రకటించారు. అభివృద్ధి సమానంగా జరగాలన్న ఉద్దేశంతో ఈ విలీన ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కంటోన్మెంట్ విలీనానికి సంబంధించి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్తో పాటు రాష్ట్రం నుంచి కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు లేఖలు రాసి, వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కంటోన్మెంట్ పేరుతో జరుగుతున్న వివక్ష వల్ల ప్రజలు మౌలిక సదుపాయాలకు దూరమవుతున్నారని, విలీనం జరిగితే పారిశుధ్యం, రహదారులు, నీటి సరఫరా వంటి సేవలు సమగ్రంగా అందుబాటులోకి వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి అవకాశాలు సమానంగా ఉండాలంటే విలీనం అనివార్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై త్వరితగతిన నిర్ణయం తీసుకుని కంటోన్మెంట్ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, తెలంగాణ ప్రభుత్వం పక్షాన విలీనాన్ని వెంటనే పూర్తిచేయాలని మంత్రి పొంగులేటి ప్రభాకర్ కోరారు. ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ దీక్షకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.




# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ

అధికార–ప్రతిపక్షాలకు గట్టి సవాల్
- నిబద్ధత గల యువతకే టికెట్లు
- ఖమ్మంలో మీడియా సమావేశం

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి** రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని పార్టీ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ స్పష్టం చేశారు. ఖమ్మం బైపాస్ రోడులోని కృష్ణా ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు జనసేన గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. ప్రజల్లో నమ్మకం కలిగిన, నిబద్ధతతో పనిచేసే నాయకులకే పార్టీ టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ మారుతూ పదేళ్లపాటు పదవులు అనుభవించి, కోట్ల రూపాయలు ఖర్చు చేసి టికెట్లు కొనుగోలు చేసే రాజకీయ సంస్కృతి మారాల్సిన అవసరం ఉందని విమర్శించారు. జంపు జిలానీ నేతలను కాకుండా నిబద్ధత గల యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలన్నదే జనసేన లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై స్పష్టమైన దృక్పథంతో పోటీ చేస్తామని, పట్టణాల అభివృద్ధి, పారదర్శక పాలన కోసం జనసేన కట్టుబడి ఉందని తెలిపారు. రాబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో జనసేన పార్టీ ప్రభావవంతమైన శక్తిగా అవతరిస్తుందని మిరియాల రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష ప్రయోగాలు.. ఆకర్షిస్తున్న విద్యార్థులు

- ఒక ఉపాధ్యాయుడి ఆదర్శ బోధన
- మెదక్ జిల్లా కుసంగి ఉన్నత పాఠశాలలో రోజూ కొనసాగుతున్న తరగతులు

(శ్రీ రవీందర్, పటాన్ చెరు సిరి న్యూస్)

**మెదక్ జిల్లా. టేక్మాల్ మండల పరిధి లోని కుసంగి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ టీచర్ గా పని చేస్తున్న శంకర్ నాయక్ ఆదర్శ పద్ధతి లో విద్యా బోధన చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గత రెండు ఏళ్ల కిందట ఇక్కడికి పదోన్నతి పై వచ్చిన శంకర్ నాయక్ ఉన్నత తరగతి విద్యార్థులకు ప్రత్యక్ష ప్రయోగ పద్ధతిలో బోధన చేస్తున్నారు. ప్రతి తరగతి లోనూ రోజూ ప్రయోగాలు చూపుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం**





ప్రతి రోజు తరగతి గదిలో సాధారణంగా విద్యా బోధన కి భిన్నంగా కొత్త దనం తో బోధన చేయాలనే ఒక టీచర్ ఆ విషయం లో పరి పూర్ణత సాధించారు. ప్రభుత్వం వారు అందిస్తున్న సదుపాయాలు వినియోగించుకుంటూ తన దైన శైలిలో విద్యా బోధన చేస్తున్నారు. ప్రభుత్వం స్కూల్స్ కీ మంజూరు చేసిన ఐ ఈ ఎఫ్ ప్యానల్ ఉపయోగించుకుని విద్యా బోధన చేస్తున్నారు. అలాగే సైన్స్ ల్యాబ్ నిర్వహణ లో పాలు పంచు కుంటున్నారు. తరగతి గది కృత్యాల నిర్వహణ తో పాటు విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు నిర్వ హిస్తున్నారు. దీని ద్వారా 100% విద్యార్థుల నమోదు, నిర్వహణ కొనసాగుతుంది. అలాగే ప్రతి నెలా నిర్వహించే పీ టీ ఏం సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఓ వైపు విద్యా బోధన తో పాటు మరో వైపు ఉపాధ్యాయి డైరీ రెగ్యులర్ గా నిర్వహణ చేస్తున్నారు. తరగతి గది 'కృత్యాల నిర్వహణ ద్వారా బోధించడం తో విద్యార్థులతో సృజనాత్మకత, ఆత్మ విశ్వాసం, భావనల అవగాహన, నాయకత్వ లక్షణాలు. జిజ్ఞాస వంటి లక్షణాలు పెంచే దిశగా కృషీ చేస్తున్నారు. పాఠశాల విద్యను బలోపేతం చేయుటకు రాష్ట ప్రభుత్వం చేపడుతున్న విద్యాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా ప్రైవేటు పాఠశాల ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విధ్యను అందించాలనే లక్ష్యంతో పాఠశాల లో విద్యా బోధన చేస్తున్నాన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకునే లా చేయడమే నా లక్ష్యం అని శంకర్ నాయక్ చెబుతున్నారు.

### కొన్ని ప్రత్యేక అంశాలు

### భాష్పోత్సేకం

అనేది మొక్కలు తమ ఆకులు, కాండాలు, పువ్వులు, వేళ్ళ ద్వారా నీటిని ఆవిరి రూపంలో వాతావరణంలోకి విడుదల చేసే ప్రక్రియ. ఇది ప్లాంట్ ఫిజియాలజీ లో కీలకమైన భాగం, ముఖ్యంగా ద్రవాభి సరణానికి కారణమ వుతుంది.



### నిర్వచనం

మొక్కలు గ్రహించిన నీటిలో 95-98% నీటిని వాయుగత భాగాల ద్వారా ఆవిరి రూపంలో కోల్పోయే ప్రక్రియ భాష్పోత్సేకం. ఎక్కువ ఉష్ణోగ్రత, తక్కువ తేమ ఉన్నప్పుడు ఇది వేగంగా జరుగుతుంది.

### ప్రయోగాలు

భాష్పోత్సేకాన్ని నిరూపించే ప్రయోగాలు గంట జాడి ప్రయోగం, కోబాల్ట్ క్లోరైడ్ ప్రయోగం. ఈ ప్రయోగాల్లో మొక్కల నుంచి ఆవిరి రూపంలో నీటి కోల్పోవడాన్ని చూపిస్తారు.

### ప్రాముఖ్యత

భాష్పోత్సేకం వల్ల పత్రాల్లో నీటి శక్తి తగ్గి, వేర్ల ద్వారా నీరు పైకి లాగ బడుతుంది. ఒక పెద్ద మొక్క వారానికి 15 లీటర్ల నీటిని ఇలా పంపుతుంది.







### ఆహ్లాదకర తరగతి గది నిర్వహణ

కృత్యాధార బోధన విద్యార్థులలో సృజనాత్మ కతను పెంపొందించుట. విద్యార్థులలో పాఠ్యాంశాలపట్ల ఆసక్తిని రేకెత్తింపజేయడం. అమూర్త భావనలను మూర్త భావనలుగా పెంపొందించుట. ప్రతిదినం ఒక గ్రౌండ్ బేస్డ్ లర్నింగ్ (జిబిఎల్) నిర్వహించుట. పాఠ్యాం శాల వారిగా అభ్యసన ఫలితాలను సులభంగా సాధించుట. జీవశాస్త్ర పాఠ్యాంశాలను పరిస రాలతో అన్వయించి తరగతి గది బోధన ఉపన్యాస పద్ధతిలో కాకుండా బోధనాభ్యసన సామగ్రి ద్వారా కృత్యాధార బోధన చేయడం ద్వారా భోధించే అంశం విద్యార్థులకు త్వరగా అవగాహన అవుతుంది. నేర్చుకున్న విషయం ఎక్కువ కాలం గుర్తుంటుంది. పాఠ్యాంశాల కనుగుణంగా కృత్యాలు ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నాను విద్యార్థులు కృత్యాలు, ప్రయోగాలు చేయడం ద్వారా సాఠ్యాంశాలను అనుభవ పూర్వకంగా నేర్చుకుంటున్నారు. విద్యార్థులు తరగతి గదిలో చురుకుగా పాల్గొం టున్నారు. కృత్యాధార బోధన ద్వారా విద్యార్థు లలో దాగిఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయుటకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి ఆర్. శంకర్ నాయక్ ఉపాధ్యాయులు.



# అన్నిరంగాల్లో మహిళలకు పెద్దపీట

- అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మేయర్ విజయలక్ష్మి

**రామచంద్రాపురం (సిరి న్యూస్ 24) :** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తున్నారని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం భారతీనగర్ డివిజన్ పరిధిలో రూ. 10 కోట్ల అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో మోడల్ రైతు బజార్‌ను మేయర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారిత దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ప్రతి విభాగంలో సీఎం రేవంత్ రెడ్డి అవకాశం కల్పస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ రంగాల్లో కూడా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 7 లక్షల సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను ఈ యేడాదిలో 15 లక్షలకు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. భారతీనగర్‌లో నిర్మించిన రైతు బజార్ షాపుల్లో కూడా 50 శాతం మహిళలకు కేటాయించామన్నారు. కార్పొరేటర్ సింధు భారతీనగర్ డివిజన్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిందని అభినందించారు. అనంతరం సింధు మాట్లాడుతూ ప్రజలక అవసరమైన మౌళిక సౌకర్యాలను మరింత విస్త రించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే బొంబాయి కాలనీలో రూ. 2.47 కోట్లతో ఫంక్షన్ హాల్ నిర్మించామని, ఎంఐజీలో రూ. 1.20 కోట్లతో కమ్యూనిటీ హాల్‌కు శంఖుస్థాపన చేశామని తెలిపారు. డివిజన్ అభివృద్దే లక్ష్యంగా అందరినీ కలుపుకొనీ పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్‌వీ కర్ణన్, మాజీ ప్రోటెం స్పీకర్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ ప్రదీప్ కుమార్, ఆర్సీపురం కార్పొరేటర్ పుష్ప, రాజేశ్వర్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు



- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

**పటాన్ చెరు, జనవరి 24, (సిరి న్యూస్) :** ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలక పాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రి కరణ పరికరాలు అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను శనివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితో పాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు. కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగు తున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీతో 27 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పరిక రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి మనోహర, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ అవగాహన సదస్సు




**పటాన్ చెరు, జనవరి 24, (సిరి న్యూస్) :** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ పటాన్ చెరు ఆధ్వర్యంలో శనివారం నాడు మండల పరిధి లోని ఇస్నాపూర్ మసీదు వద్ద ట్రాఫిక్ భద్రత పై మత పెద్దలకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూర ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించడం, హెల్మెట్ తప్పని సరిగా ఉపయోగించడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, అనవసర సమయాల్లో ఓవర్ టేక్ చేయడం వంటి కారణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలు నాయక్. సబ్ ఇన్స్పెక్టర్ ఏ.ఆంజనేయులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

# మొగిలి మాలకు శోభన్ బాబు సినీ టాలెంట్ 2026 అవార్డు



**పటాన్ చెరు, జనవరి 24 (సిరి న్యూస్) :** జిన్నారం మండల కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు గా పని చేస్తున్న మొగులయ్య అలియాస్ మొగిలి మాల కు శోభన్ బాబు సినీ టాలెంట్ 2026 అవార్డ్ దక్కింది. శుక్రవారం హైదరాబాద్ లో ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సినీ నటుడు శోభన్ బాబు గారి జన్మదినం సందర్భంగా సినీ గాన లహరి కార్య క్రమంలో జూనియర్ సింగర్ గా పాల్గొని నట భూషణ శోభన్ బాబు టాలెంట్ సినీ అవార్డు 2026 నేరెళ్ల మాల్యాద్రి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చేతుల మీదుగా సన్మానం జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.



## పోటీ పరీక్షల శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

- ఈనెల 30లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం. నగేష్




**మెదక్ జనవరి 24(సిరిన్యూస్) :** నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ, కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వ నున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధిం చిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సింధు , స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో tsstudycercle. co.in లో దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8 న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా , మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75, బీసీ లకు 15, ఎస్టీ లకు 10శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు ఇందులో ఫిజి కల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల.. ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# నైపుణ్యాభివృద్దే భవితకు భరోసా

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్ కుమార్



**పటాన్ చెరు, జనవరి 24, (సిరి న్యూస్) :** పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డేటా సైన్సులో నైపుణ్యాభివృద్ధి సాధించాలని, అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని ఆమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డేటా సైన్స్, అనలిటిక్స్, కృత్రిమ మేధస్సులో దాదాపు 14 ఏళ్లకు పైగా ఆయనకున్న పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించి, ప్రవీణ్ కుమార్ వాస్తవ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు పరిష్కారాలను నేర్చుకోవడం, నిర్మించడం, వినియోగించుకోవడంపై ఆచరణాత్మక విధానాలతో కూడిన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, ఆరోగ్య సంరక్షణ, కేంద్రీకృత కృత్రిమ మేధస్సు వినియోగం, జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న ధోరణులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది విద్యార్థులకు ఆ రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలపై స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరచింది. ఈకార్యక్రమంలో గీతం, ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. పరిశ్రమవిద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో గీతం నిబద్ధతను వారు ప్రోత్సహించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.



# వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం



**రామాయంపేట, జనవరి 23 (సిరి న్యూస్) :** రామాయంపేట పట్టణంలోనీ ఐదో వార్డులో మెడిసిటీ ఆసుపత్రి మరియు లైన్స్ క్లబ్ స్నేహబందు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఐదో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాతరావు కుమార్తె ,విద్యా వంతురాలు చౌదరి చరిత ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు



అందజేశారు. ఈ సందర్భంగా చౌదరి చరిత మాట్లాడుతూ ఐదవ వార్డు సభ్యులందరూ ఈ వైద్య శిబిరాన్ని ఉప యోగించుకోవాలని పిలుపునిచ్చారు. తన కుమార్తి చౌదరి చరితను దీవించండి... సుప్రభాతరావు.. అనంతరం చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తన కుమార్తె చౌదరి చరిత 5వ వార్డు నుండి కౌన్సిలర్ గా ప్రజల మద్దతుతో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. వార్డులో ఉన్న ప్రజలందరూ తన కుమార్తెను దీవించి కౌన్సిలర్ గా గెలిపించాలని ఆయన కోరారు. 5 వ వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన నీ తెలిపారు. వైద్య ఆరోగ్య శిబిరంలో సుమారు 200 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 35 మంది వివిధ రకాల సర్జరీ కోసం హైదరాబాదు ఆసుపత్రికి తీసుకువెళ్ల నున్నట్టు లైన్స్ క్లబ్ స్నేహ బందు అధ్యక్షుడు దామోదర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునందన్, డాక్టర్ నికిత, డాక్టర్ ప్రతిమ, మార్కెటింగ్ విభాగానికి చెందిన చేరాలు, లైన్స్ క్లబ్కు చెందిన పబ్బ శ్రీనివాస్, జనతా మే స్ శ్రీనివాస్, బాజా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## రంగనాథుడి కళ్యాణంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

**అందోల్ జనవరి 24 (సిరి న్యూస్) :** అందోల్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రం నందు శనివారం భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాన్య భక్తులతో కలసి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం, శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్స్ సురేందర్ గౌడ్, కృష్ణా రెడ్డి, చిట్టిబాబు , డాకూర్ శంకర్, నాని, పట్లోల్ల ప్రవీణ్, రామకృష్ణ , మున్నూరు కిషన్ , ప్రదీప్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.



## యంత్రాలను వినియోగంతోనే ఖర్చు తగ్గి ఉత్పత్తి

- పటాన్ చెరువు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**గుమ్మడిదల జనవరి 24 ( సిరి న్యూస్) :** సంప్రదాయ పద్ధతిలో సాగు చేయడం వల్ల దిగుబడి తక్కువగా ఉండి ఖర్చులు అధికమవుతున్నాయని కృత్రిమ మేధస్సు తో తయారు చేసిన యంత్రాలను వినియోగించడం వల్ల సాగు ఖర్చు తగ్గి ఉత్పత్తి పెరుగుతుందని పటాన్ చెరువు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పటాన్ చెరువు నియోజకవర్గంలోని గుమ్మడిదల, జిన్నారం, పటాన్ చెరువు, ఆర్ సిపూర్, అమీన్ పూర్ మండలాలలోని 64 మంది రైతులకు 28 లక్షల సబ్సిడీతో వ్యవసాయ యంత్రాల ను పఠాన్ చెరువు వ్యవసాయ క్యాంపు కార్యాలయంలో రైతులకు పంపిణీ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయదారులకు వ్యవసాయ యంత్రాలపై 40 శాతం సబ్సిడీ అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



**జిన్నారం జనవరి 24 (సిరి న్యూస్) :** జిన్నారం మున్సిపల్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, జిన్నారం మున్సిపల్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలన అభివృద్ధికి మెచ్చి జిన్నారం గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోకర్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ జనాభాయ్, మాజీ ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, నరేందర్ రెడ్డి, కోటేష్ గౌడ్, గోకర్ వెంకటేష్ గౌడ్, పల్నాటి భాస్కర్, కావలి మోహన్ ముదిరాజ్, ఉట్ల ఉప సర్పంచ్ రవీందర్, నరేందర్, ఆంజనేయులు, పుట్టి భాస్కర్, వీరేష్, గంగురాజు, వడ్ల నరేష్ చారి, మేదర్ ప్రవీణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## కబ్జానుంచి పార్క్ స్థలం రక్షించిన అధికారులు

**జిన్నారం జనవరి 24 (సిరి న్యూస్) :** బొల్లారం గ్రేటర్ పరిధిలోని పారిశ్రామిక ఏరియాకు కేటాయించిన పార్క్ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత గ్రేటర్ అధికారులపై ఉందని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి అన్నారు. సర్వేనెంబర్ 84 లోని పార్కు స్థలంలో అక్రమంగా రోడ్డు నిర్మించారని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అక్రమంగా వేసిన రోడ్డును జెసిబి తో ట్రెంచ్ చర్యలు చేపట్టారు. ఖాళీగా ఉన్న పార్క్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని వాటిని పకడ్బందీ చర్యలతో రక్షించి భావితరాలకు ఉపయోగపడే విధంగా సంరక్షించాలని మహేందర్ రెడ్డి అధికారులను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేష్, రవి ,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీగా మారిన మారని ప్రయాణికుల గోసలు






- బస్టాండుల్లో ఆగని బస్సులు
- నిత్యం ప్రయాణికులకు తిప్పలు
- నిరుపయోగంగా బస్టాండ్లు
- పాలకుల నిర్లక్ష్యం శాపంగా మారింది

**(సిరి న్యూస్, గుమ్మడిదల) :** పేరుకే గుమ్మడిదల మున్సిపాలిటీ ఉంది బస్టాండుల్లో మాత్రం బస్సులు ఆగవు గంటల తరబడి రోడ్డుపైన పడిగాల్పులు పట్టించుకునే వారే కరువయ్యారు అంటూ నిత్యం ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో పేరుకే బస్టాండ్ ఉన్నప్పటికీ వినియోగంలో లేక ప్రయాణికులు రోడ్లపైన బస్సుల కోసం పడి గాల్పులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ప్రయాణికుల కోసం వెచ్చించి నిర్మాణం చేపట్టిన బస్టాండ్లు ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి. మండల కేంద్రమైన గుమ్మడిదల మరియు నూతన మున్సిపాలిటీ అయిన గుమ్మడిదలలో బస్టాండ్ ప్రయాణికులకు వినియోగంలో లేకుండా పోయింది. రోడ్డు పక్కన బస్సును ఆపి ప్రయాణికులను దించడం కానీ ఎక్కించుకోవడం గాని జరుగుతుంది. అధికారుల నిర్లక్ష్యమా లేదా పాలకులు పట్టించుకోకపోవడం వల్ల బస్టాండ్ ముందు బస్సులు నిలపకుండా ఆటోలు నిండి పోవడంతో బస్సులకు ఇబ్బందికరంగా మారింది. ప్రయాణికులు బస్టాండ్ లో కూర్చోవడానికి వీలున్నది అయినప్పటికీ బస్టాండ్ ముందు పూర్తిగా ఆటోలు నిలపడం మూలాన బస్టాండ్ లో ఎవరు కూర్చోలేకపోతున్నారు. బస్సు వచ్చేది వారికి కనిపించలేని పరిస్థితి ఎదురైంది.

### పోలీస్ శాఖ అధికారులు పట్టించుకునే

బస్టాండ్ పరిసర ప్రాంతంలో ప్రైవేట్ వాహనాలు ఆటోలు వారి ఇష్టాను రీతిలో ఆపడం మూలాన ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసినప్పటికీ గుమ్మడిదల పోలీస్ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. తరచు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. బస్టాండ్ ముందు ఉదయం సాయంత్రం సమయంలో పారిశ్రామిక వాడ ప్రాంతం కావున ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది ఆ సమయంలో వచ్చిన బస్సులు నిలపడానికి వీలు లేకుండా ప్రైవేట్ వాహనాలు ఆటోలు ఇష్టాను రీతిలో నిలపడం జరుగుతుంది ఈ విషయంలో గుమ్మడిదల మున్సిపల్ శాఖ అధికారులు గానీ పోలీస్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### నిరుపయోగంగా నేషనల్ హైవే బస్టాండ్లు

నేషనల్ హైవే అథారిటీ వారు హైవేల పక్కన ప్రతి గ్రామంలో బస్టాండ్ ల నిర్మాణం చేపట్టారు. కానీ ఎవరికి ఉపయోగకరంగా లేకుండా పోతున్నాయి. జనాలున్న చోట బస్టాండ్లను ఏర్పాటు చేయడం మరిచి వారికి నచ్చిన స్థలంలో ఏర్పాటు చేశారు కానీ ఎక్కడ కూడా ఆ బస్టాండ్ ల వద్ద బస్సులను నిలపడం లేదు ఎందుకు పనికిరాకుండా పోయినాయి.








# ప్రమాదకరంగా ఇండ్లపై హైటెన్షన్ లైన్ తొలగించిన సర్పంచ్

- హర్షం వ్యక్తం చేసిన తండా ప్రజలు
- తాండ అభివృద్దే నా ధ్యేయం
- సర్పంచ్ మూడ్ దన్ సింగ్ నాయక్



**కౌడిపల్లి జనవరి 24 ( సిరి న్యూస్) :** మండల పరిధిలోని కొత్తచెరువు తండాలో గత 40 సంవత్సరాలుగా తండాలోని ఇండ్లపై నుండి ఉన్నటువంటి 33 కే వీ లైన్ సర్పంచ్ మూడ్ దన్ సింగ్ నాయక్ సర్పంచ్ ఎన్నికైన కొన్ని రోజులకే తండాలో ఇండ్లపై నుండి ఉన్న హై టెన్షన్ లైన్ ను ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, సహకారంతో తొలగించి వేరొక మార్గం నుండి లైను పునరుద్ధరించారు. దీంతో తాండా ప్రజలు గత కొన్ని సంవత్సరాల నుండి పడ్డ ఇబ్బందిని నూతన సర్పంచ్ తొలగించడంతో హర్షం వ్యక్తం చేశారు .సర్పంచ్ దన్ సింగ్ ను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధన్సింగ్ మాట్లాడుతూ...గత 40 సంవత్సరాలుగా తండా ఇండ్ల మీదుగా ప్రమాదకరంగా ఉన్న 33 కెవి లైన్ ఎన్నికలలో తాండ ప్రజలకు హామీ ఇవ్వకున్నా ప్రజల ఇబ్బందిని గమనించి ప్రమాదకరంగా ఉన్నటువంటి లైన్ ను తొలగించడం జరిగిందన్నారు. గత నలభై సంవత్సరాలుగా పాలకులు మారిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రమాదకంగా మారిన హై టెన్షన్ లైన్ మార్చడంతో ప్రజల ఇబ్బంది తీరిందన్నారు. తండా అభివృద్ధి కోసం తన సాయ శక్తుల కృషి చేస్తానని తండా ప్రజలకు హామీ ఇచ్చాడు ముందు ముందు మరిన్ని నిధులు సమకూర్చి తాండాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పూల్ సింగ్ ,వార్డు సభ్యులు, యువ నాయకులు శంకర్ నాయక్ తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు



**నిజాంపేట, జనవరి 24 (సిరి న్యూస్) :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం స్వయంభు తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయని ఆలయ పురోహితులు వెంకటరమణ శర్మ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుండి మొదలుకొని మూడు రోజులు కొనసాగుతాయని, మొదటి రోజున పుణ్యా వచనం, రక్షాబంధనం, అంకురార్పణ, మూలమూర్తుల అభిషేకం, నైవేద్యంహారతి, హోమంతో పాటు శ్రీ తిరుమల స్వామి కళ్యాణ మహోత్సవం, అనంతరం బండ్లు తిరుగుట కార్యక్రమం చేపడతామన్నారు.ఈ బ్రహ్మోత్సవాలకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుముట్టూ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులవుతారని తెలిపారు.

**భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం**
**ఆలయ కమిటీ చైర్మన్ నంద్యాల రాంరెడ్డి**

జాతర బ్రహ్మోత్సవాలకు ఆలయ పాలకవర్గం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.జాతరలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిఘా నేత్రాలను అమర్చారు.ఈ బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో భక్తులకు స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# బైకులను దహనం చేసిన వ్యక్తి అరెస్ట్

**తూప్రాన్ జనవరి 24 సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామంలో శుక్రవారం రోజు మధ్య రాత్రి జరిగిన బైక్ దహనాలకు సంబంధించి తలారి సిందు అనే మహిళ నుండి పిర్యాదు తీసుకొని శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా అనుమానితుడు సుంకే శరత్ ను కస్టడీలోకి తీసుకొని విచారించగా నిన్న జరిగిన బైక్ దహనాలతో పాటు గతంలో జరిగిన 2 బైక్‌లను తానే దహనం చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది నిందితుడు ఏటువంటి పని చేయకుండా గ్రామంలో అవరాగా తిరు గుతు గతంలో అతను పెట్రోల్ దొంగ తనం చేస్తుండగా తలారి సిందు చూసి నిందితుని అమ్మకు చెప్పడంతో తనపై కక్ష పెంచుకొని అంతే కాకుండా నిందితుడు తన బైక్ తో పలు మార్లు అడ్డదిడ్డంగా నడపడం పోతుల శివరామ్ మందలించడం అతని పై కక్ష పెంచుకొని మిగతా బైక్‌లు తన స్నేహితులు భాను మహేందర్‌లకు సంబంధించినవి వారి మధ్య ఉన్న కక్ష పెంచుకున్నాడు వీరందరికీ ఏలగ్యానా నష్టం కలిగించాలని ఉద్దేశంతో వారికి సంబంధించిన బైక్‌లను గతంలో జరిగిన బైకుల దహనాలు నేనే చేశానని నిందితుడు ఒప్పుకోవడంతో వాగ్మూలం రికార్డ్ చేసి అరెస్ట్ చేయడం జరిగింది మొత్తం మీద ఆరు బైకులను దహనం చేసిన నిందితుడి అరెస్టు చేయడం జరిగిందని తూప్రాన్ సర్కిల్ సీఐ రంగాకృష్ణ వెల్దుర్తి ఎస్ఐ రాజు ఎస్ బి ఎన్ ఐ శివానందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



**నిజాంపేట జనవరి 24 సిరి న్యూస్) :** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో శనివారం రోజున జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు అంగన్వాడీ పర్యవేక్షణ మరియు సహాయ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్‌బాబు,అంగన్వాడీ టీచర్ గుగ్లోత్ స్వప్న, కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం ఉమారాణి, ఏఎన్ఎం నిర్మలా,ఏంఎల్ హెచ్ పి సౌజన్య,ఆశవర్కర్ స్వప్న,గర్భిణులు,బాలింతలు మరియు పిల్లలు ఉన్నారు.



## వీరభద్ర రైస్‌మిల్‌పై విజలెన్స్ అధికారులు తనిఖీలు

**తూప్రాన్ జనవరి 24 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం యావపూర్ గ్రామం శివారులో గల వీరభద్ర రైస్ మిల్ లో శనివారం రోజు మెదక్ విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ సివిల్ సప్లయి అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు గత ఐదు రోజుల నుండి సిఎంఆర్ డెలివరీ రాకపోవడంతో వీరభద్ర రైస్ మిల్లులో తనిఖీ చేయగా సుమారు నాలుగు కోట్ల 50 లక్షల ధాన్యం నిలువలు అవకతవకలు జరిగినట్లు నిర్ధారించడం జరిగింది స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో తనిఖీలు నిర్వహించి పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు రైస్ మిల్ యజమాని అందుబాటులో లేనందున వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.. సి యం ఆర్ ధాన్యం నిల్వలలో అవకతవకలు జరిగినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలని పరిశీలించిన ఎంపీడీవో



**నిజాంపేట, జనవరి 24 (సిరి న్యూస్) :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని శనివారం రోజున నిజాంపేట ఎంపీడీవో రాజిరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు ఇళ్ళను నిర్మించాలని, లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన కోరారు.అనంతరం గ్రామంలోని పారిశుద్ధ పనులను పర్యవేక్షించి ప్రజలను తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని,ఇంటి ముందర నీళ్లు నిలవకుండా గుంతలు ఉండకుండా చూసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్, పంచాయతీ కార్యదర్శి మమత గ్రామస్తులు పాల్గొన్నారు.

# నువ్వా  నేనా !
# మున్సిపాలిటీ వార్డుల్లో ప్రచారం

- నోటిఫికేషన్ విడుదల కాకముందే
- బీఫాం ఎవరిని వరిస్తుందో తెలియదు
- స్వతంత్రభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధం
- నేనంటే నేను అంటూ ప్రచారంలో పాల్గొంటున్న అభ్యర్థులు

**(సిరి న్యూస్, గుమ్మడిదల ) :**మున్సిపాలిటీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ కాకముందే వార్డులలో నేనంటే... నేను.. అంటూ ప్రచారం కొనసాగిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల మున్సిపాలిటీ నూతనంగా ఏర్పాటు జరగడంతో ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ వెలువడిన అనంతరం వార్డులలో నువ్వా నేనా అంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. వార్డుల రిజర్వేషన్ విలువడటంతో ప్రధాన పార్టీ నుంచి తనకే బీఫామ్ వస్తుంది అంటూ అభ్యర్థులు వార్డులలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో గ్రామపంచాయతీ ఉన్న సమయంలో పోటీ చేసిన అభ్యర్థులే దాదాపుగా మున్సిపాలిటీ వార్డులకు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. కానీ పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థి ఎవరు అనేది ఇంకా సంబంధిత పార్టీల నుండి సమాచారం రాకముందే పార్టీ అధిష్టానానికి తన పేరును ప్రకటించాలంటూ వినతులను సమర్పించడం జరిగింది. అధిష్టానం నుండి పేర్లను ఖరారు చేస్తూ ప్రకటించక ముందే వార్డులలో కౌన్సిలర్ గా ప్రధాన పార్టీ నుంచి పోటీ చేస్తున్నానంటూ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. చివరికి పార్టీ ఎవరిని వివరిస్తుందో కూడా తెలియదు. పార్టీ నుండి బీఫామ్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామంటూ ప్రధాన పార్టీల నుండి నాయకులు ప్రచారం కొనసాగిస్తున్నారు. కొందరైతే ఏకంగా గ్రామాలలో ఉండే కుల సంఘాలను మచ్చిక చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. వారికి ఎన్నికల కన్నా ముందే వాగ్దానాలను ఇస్తున్నారు.

**గ్రామాలలో నెలకొన్న ఎన్నికల సందడి**

గుమ్మడిదల మున్సిపాలిటీ ఏర్పాటుతో 22 వార్డులుగా ప్రకటించారు. ఇందులో గుమ్మడిదల, బొంతపల్లి, అన్నారం, దోమడుగు, వీరన్నగూడెం గ్రామాలను కలిపి 22 వార్డులుగా ఏర్పాటు చేయడంతో మున్సిపాలిటీ వార్డులకు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ ప్రక్రియను ఏర్పాటు చేయడంతో అభ్యర్థులు పోటీ చేసేందుకు వార్డులలో ఓటర్లను మజ్జిగ చేసుకుంటున్నారు. ఓటర్ లిస్ట్ లను పట్టుకొని తాను కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాను మీ మద్దతు నాకే ఉండాలంటూ వార్డులలోని ప్రధాన నాయకుల మద్దతు కోరుతున్నారు. ఏ అభ్యర్థి వచ్చినా తమకే మద్దతు అంటూ వాగ్దానం చేస్తున్నారు. చివరికి వారి మద్దతు ఎవరిని వరిస్తుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతుంది.

**బొంతపల్లిలో అన్నదమ్ముల మధ్య ప్రధాన పోటీ**

గుమ్మడిదల మున్సిపాలిటీలోని బొంతపల్లి 17వ వార్డు బీసీ జనరల్ గా రిజర్వు కావడంతో అన్నదమ్ముల మధ్య ప్రధాన పోటీ నెలకొన్నది. గత కొన్ని సంవత్సరాలుగా అన్నకు మద్దతు పలుకుతూ వచ్చిన తమ్ముడు తాను కౌన్సిలర్ పోటీలో పాల్గొంటాను అంటూ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఇద్దరి మధ్య వాగ్వివాదం తారాస్థాయికి చేరుకుంది చివరికి అన్న అదే పార్టీలో ఉన్న తమ్ముడు పార్టీ మారి అన్నకు పోటీగా పాల్గొంటూప్రచారం కొనసాగిస్తున్నారు. కేవలం ఆ వార్డులో ఇద్దరు అన్నదమ్ముల మధ్యనే ప్రధాన పోటీ నెలకొన్నది. రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులైనప్పటికీ విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే. 17 వ వార్డు ప్రజలు అన్నదమ్ముల బంధానికి ఎవరికి పట్టం కడతారో వేచి చూద్దాం




## పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్‌గా జ్యోతిరెడ్డి

**రామచంద్రాపురం (సిరి న్యూస్ 24) :**పటాన్‌చెరు జీహెచ్ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమీషనర్‌గా జ్యోతిరెడ్డి శనివారం తెల్లాపూర్‌ని జీహెచ్ఎంసీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె అమీన్‌పూర్ మున్సిపల్ కమీషనర్‌గా పని చేయగా ప్రస్తుతం అమీన్‌పూర్ జీహెచ్ఎంసీలో విలీనమైంది. జీహెచ్ఎంసీ కమీషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ మేరకు పటాన్‌చెరు సర్కిల్ కు డిప్యూటీ కమీషనర్‌గా జ్యోతిరెడ్డి విధుల్లో చేరారు. అంతకు ముందు ఇక్కడ పని చేసిన డిప్యూటీ కమీషనర్ సురేష్ యూసుఫ్‌గూడ సర్కిల్‌కు బదిలీ అయ్యారు.



## మాజీ కౌన్సిలర్‌కు మంత్రి పరామర్శ

**అందోల్ జనవరి 24 (సిరి న్యూస్) :** రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించారు . ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి కోలుకుంటున్న 4వ వార్డు మాజీ కౌన్సిలర్ హరికృష్ణ ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.



## నీటి సమస్య తీర్చిన మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్



**అందోల్ జనవరి 24 (సిరి న్యూస్) :**ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుకుంటున్న నీటి సమస్య తీర్చడానికి మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు ముందు వచ్చారు. అక్కడి వార్డు ప్రజలు నీటి సమస్య ఎదుర్కుంటున్నాము అని అడగగానే శనివారం తన స్వంత డబ్బులతో వార్డు పరిధిలో రెండు బోర్లు వేయించాడు రెండు బోర్లలో మంచిగా నీళ్లు పడడంతో అప్పటి కప్పుడు మోటార్లు బిగించి నీటి సమస్యకు పరిష్కారము చూపించారు దీంతో గల్లి వాసుల ఆనందం వ్యక్తం చేశారు గోపాల్ రావు చేస్తున్న ఇలాంటి సేవ కార్యక్రమాలకు ముగ్గులు అయినా గల్లి వాసులు ఎల్లపుడు మీ వెన్నంటే ఉంటాం అని తెలిపారు. ఈసందర్భంగా మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు మాట్లాడుతూ.. కాలనీ వాసుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను మీకు ఏ సమస్య వచ్చినా నాకు ఒక్క ఫోన్ చేస్తే చాలు మీ కోసం అందుబాటులో ఉంటాను అని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు వెంట సీనియర్ బీజేపీ నాయకులు అంబిలిగే రవిశంకర్,ఎర్రగోల్ల ఆంజనేయులు నాగులపల్లి ముద్దుకృష్ణ, చాపల రవి,కొరివి మహేష్,మరియు కాలనీ యువకులు ఉన్నారు.

## వైభవంగా భరతముని ఆరాధనోత్సవాలు



- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు
- వైభవంగా నాట్యసంగీత వేడుకలు
- భక్తి భావంతో కళా ప్రదర్శనలు
- ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం





**ఝరాసంగం జనవరి 25 సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో భారతీయ సాంస్కృతిక నాట్యశాస్త్ర పితామహుడు భరతముని ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు, కళాకారులు భరతమునిని స్మరించుకుంటూ భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను భక్తి భావంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శించారు. భరతనాట్యంతో పాటు ఇతర సాంప్రదాయ కళారూపాలను ఆవిష్కరిస్తూ నాట్యశాస్త్రంలోని ఆంగిక, వాచిక, సాత్విక, ఆహార్య అభినయాలను కళాకారులు సుందరంగా ప్రదర్శించారు. చిన్నారులు చేసిన లయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అన్నమయ్య సంకీర్తనలు, శ్రీ వేంకటేశ్వర స్వామి కీర్తనలు, శాస్త్రీయ సంగీత స్వరాలతో ఆశ్రమ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో ధనశ్రీ మఠాధిపతి వీరేశ్వర శివాచార్య , రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాజయ్య స్వామి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, గ్రామ సర్పంచ్ రాజు, హాజరై కళాకారులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ సంగీత కళాకారులు ఆదిత్య కిరణ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వేడుకలను ఏర్పాట్లు చేశారు.




## వన్య ప్రాణుల గణాంక కార్యక్రమం మొదలు

**నార్సింగి, జనవరి 24 (సిరి న్యూస్) :** ప్రతీ నాలుగు సంవత్సరాలకు ఒక సారి జరిగే వణ్య ప్రాణుల గణన నిర్వహించడానికి అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నార్సింగి మండలం లోని వల్లూరు అటవీ ప్రాంతం లో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ (ఏ.ఐ.టి.ఈ 2026) గణన ఎఫ్.ఆర్.ఓ విద్యాసాగర్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్ సైంటిస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ విద్యా సాగర్ కార్యక్రమ వివరాలను తెలుపుతూ మూడు రోజుల వరకు (మాంసాహార జంతువులు) పులులు, చిరుత పులులు, ఖడ్గ మృగాలు, ఎలుగు బంట్లు వంటి వాటిని లెక్కిస్తామని, అటవీ శాఖ అధికారులు రోజూ ఉదయం ఆరు గంటలకు వణ్య ప్రాణుల గణన ను మొదలు పెడతామని తెలిపారు. అటవీ ప్రాంతంలో రోజుకు ఐదు కిలోమీటర్ల చొప్పున తిరిగి ఆయా జంతువుల పాద ముద్రలు, మల విసర్జన వ్యర్థాలు, చెట్ల మీద ఉన్న గోర్ల గుర్తులు, వంటి వాటి ద్వారా ఆయా జంతువులను గుర్తిస్తామని వివరించారు. మూడు రోజుల పాటు సేకరించిన వివరాలను, ఆన్లైన్ లో పొందు పరుస్తామని అన్నారు. మాంసాహార జంతువుల గణాంకం అనంతరం మూడు రోజుల పాటు అటవీ సిబ్బంది రోజుకు రెండు కిలోమీటర్ల చొప్పున అటవీ ప్రాంతంలో తిరుగుతూ కంజు, అడవి పందులు, కొండ గొర్రె, దుప్పులు వంటి శాకాహార జంతువులను లెక్కిస్తారని అన్నారు.



తొలుత 400 మీటర్లు, తరువాత 800 మీటర్లు, 1,200 మీటర్లు, 1,600 మీటర్లు, 2 వేల మీటర్లు మార్కింగ్ చేసుకొని ప్రత్యక్షంగా లేదా ఆనవాళ్ల ద్వారా గుర్తించిన శాకాహార జంతువుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తారని అన్నారు. నాలుగేళ్ల క్రితం నిర్వహించిన సర్వే వివరాలతో సరి పోల్చు కొని ఏ జంతువుల సంఖ్య తగ్గాయి, పెరిగాయి అన్న వివరాలు కూడా పొందు పరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎఫ్.ఎస్.ఓ రామ్ లీలా, చత్రపతి శివాజీ కాలేజ్ వాలంటీర్లు లు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్ జనవరి 24 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ అధికారులు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.శనివారం నర్సాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ వంటి విషయాలను ఎంపీడీవో కార్యాలయంను పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలలో ఇటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలని. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మహిపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి, ఏం పి డి ఓ మధులత అధికారులు పాల్గొన్నారు.



అంబులెన్స్ ను పరిశీలించిన
## 108 జిల్లా కోఆర్డినేటర్



**నిజాంపేట, జనవరి 24 (సిరి న్యూస్) :** నిజాంపేట్ మండల కేంద్రంలో గల అంబులెన్సు ను మెదక్ జిల్లా 108 కో ఆర్డినేటర్ రవి కుమార్ శనివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగింది.ఈ మేరకు అంబులెన్సు లో గల పరికరాలను మరియు మెడిసిన్ రికార్డులను పరిశీలించి అంబులెన్స్ లో గల సిబ్బందికి రోడ్డు ప్రమాదాల కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర సమయం లో ప్రజలు 108 కి ఫోన్ చెయ్యాలి అని తెలిపారు. అంబులెన్స్ లో గల పరికరాలను గూర్చి సంతృప్తి వ్యక్తం చేశారు.

## వరుస ద్విచక్ర వాహనాల దగ్ధం ఆందోళనలో గ్రామస్తులు



**వెల్దుర్తి, జనవరి 24,(సిరి న్యూస్) :**వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన కుకునూరు గ్రామంలో శుక్రవారం నాలుగు ద్విచక్ర వాహనాలు దగ్ధమైన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం, స్థానిక తలారి సింధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా అనుమానితుడిగా గుర్తించిన వ్యక్తి ని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించగా, శుక్రవారం జరిగిన నాలుగు బైక్‌ల దహనానికి తానే బాధ్యుడినని ఒప్పుకున్నట్లు ఎస్సై రాజు వెల్లడించారు. అంతేకాకుండా గతంలో కూడా రెండు బైక్‌లను తానే తగలబెట్టినట్లు నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, నిందితుడు ఎలాంటి ఉపాధి లేకుండా గ్రామంలో తిరుగుతూ ఉండేవాడు. గతంలో పెట్రోల్ దొంగతనం చేస్తున్న సమయంలో తలారి సింధు గమనించి ఈ విషయాన్ని నిందితుడి తల్లికి తెలియజేయడంతో, అప్పటినుంచి సింధుపై అతడు తీవ్రమైన వైరం పెంచుకున్నాడు. అలాగే తన బైక్‌ను రాష్‌గా నడుపుతున్న సమయంలో పలుమార్లు మందలించిన పోతుల శివరామ్‌పై కూడా కక్ష పెంచుకున్నాడు. ఇదే విధంగా తన స్నేహితులు భాను, మహేందర్‌లతో ఏర్పడిన వ్యక్తిగత విభేదాల కారణంగా వారిపై కూడా శత్రుత్వ భావంతో ఉన్నాడు. వీరందరికీ ఒకేసారి నష్టం కలిగించాలనే ఉద్దేశంతో ప్రణాళికాబద్ధంగా నాలుగు బైక్‌లను దహనం చేసినట్లు నిందితుడు వాంగ్మూలంలో తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.

## నేడు కోకాపేట లో వీర శైవ లింగాయత్ సమావేశం

**పటాన్ చెరు, జనవరి 25 (సిరి న్యూస్) :** నేడు ఆదివారం నాడు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం, డైరీ ఆవిష్కరణ తో పాటు రాష్ట్ర స్థాయిలో గెలిచిన సర్పంచుల కు సన్మాన కార్యక్రమం ఉంటుందని జిల్లా వీర శైవ లింగాయత్ సంఘం అధ్యక్షుడు యన్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి యన్ .మాణయ్య లు తెలిపారు. కోకా పేట్ హైదరాబాద్ లో ప్రభుత్వం ఇచ్చిన వీర శైవ లింగాయత్ బసవ భవనం స్థలం వద్ద భారీ ఎత్తున మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లా పక్షాన భారీ ఎత్తున వీర శైవ లింగాయత్ బంధు మిత్రులందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు యన్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి యన్ .మాణయ్య లు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి వెళ్ళుటకు సంగారెడ్డి నుండి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.



# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫారాల పంపిణీ

**మనోహరాబాద్, జనవరి 24. సిరి న్యూస్) :**తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా మండలంలోని జీడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిటుకుల మహిపాల్ రెడ్డి తన తల్లిదండ్రుల పేర ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి రామ్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు శనివారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతు మనోహరబాద్, తుప్రాన్ మండలాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం నుండి తమ తల్లి దండ్రు లైను కీర్తి శేషులు శ్రీలక్ష్మి రామ్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిల్స్ తో పాటు పాఠశాల స్పోర్ట్స్ యూనిఫామ్స్ ను అంద చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మన్నె ధర్మేందర్ ముదిరాజ్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రామాయంపేటలో మల్లన్న జాతర ఉత్సవాలు ప్రారంభం

**రామాయంపేట, జనవరి 23 (సిరి వార్త) :** రామాయంపేట పట్టణంలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి .మొదటి రోజు గంగ బోనం ఊరేగింపు గంగపట్నం తెప్ప వదులుట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారుల ఆటపాటలు నృత్యాలతో ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది .ఆదివారం సాయంత్రం మంద గంపల ఊరేగింపు ,సోమవారం మల్లికార్జున స్వామి కళ్యాణం అగ్నిగుండాల ప్రవేశం రథోత్సవం ,మంగళవారం రేణుకా మాత కళ్యాణం బోనాల ఊరేగింపు బండ్లు తిరుగుట కార్యక్రమాలు కొనసాగుతాయని యాదవ సంఘం సదర్ సంఘం అధ్యక్షులు బసనపల్లి సత్యనారాయణ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బేడ సంఘాల అధ్యక్షులు ఎర్రగొల్ల రమేష్ యాదవ్ తాడెం మల్లయ్య యాదవ్, బసన్నపల్లి రాజు యాదవ్, అన్నమైన పోచయ్య యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రగొల్ల కిషన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దోరగొల్ల దుర్గయ్య యాదవ్, కోశాధికారి గాయంతి శ్రీశైలం యాదవ్, యాదవ సంఘం నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పశు ఆరోగ్యమే రైతు ఆర్థిక స్వాలంబన

**నార్సింగి, జనవరి 24 (సిరి న్యూస్) :** పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థిక స్వాలంబనానికి కారణం అవుతుందని మండల పశు వైద్యాధికారి డా. సుధాకర్ దేశ్ముశ్ అన్నారు. పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశువైద్య, సంవర్ధక నార్సింగి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శంఖాపూర్ తాండలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు ఓ వరమని, ప్రతి రైతు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని కోరారు. గర్భ కోశ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి, చికిత్స చేయించాలని అన్నారు. కాలానుగుణంగా సోకే ప్రతీ వ్యాధి నివారణకు ముందస్తు టీకాలను వేయించాలని సూచించారు. 11 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 2 గర్భ కోశ వ్యాధి చికిత్స,15 పశువులకు సాధారణ చికిత్సలు, 22 దూడ లకు నట్టల మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్. మహేందర్ సింగ్, ఎల్.ఎస్.ఏ శ్రీనివాస్, గోపాల మిత్ర సూపర్ వైజర్ సత్యనారాయణ, గోపాల మిత్ర నరహరి, ఫజల్, ఓ.ఎస్ స్వామి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో సీట్ విచారణ

- ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ జనవరి 24 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలు భాగంగా బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది శనివారం పట్టణంలో వాణిజ్య దుకాణాలలో వివిధ వార్డులలో టిఆర్ఎస్ శ్రేణులతో ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రచారంలో జోరుగా సాగింది ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాము అని చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సిట్ విచారణ పేరుతో టిఆర్ఎస్ పార్టీని బదులాం చేస్తుంది ప్రజలను తప్పు దోవ పట్టిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలనుమర్చిపోయిందని కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ప్రజలకు చూపిస్తూ కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు మున్సిపల్ ఎన్నికలలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని అన్నారు ఈ ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, సత్యం, నాయకులు పాల్గొన్నారు..



# ప్రతి ఇంటికి ఆడపిల్ల ఒక వరం

- బాలికల హక్కులను పరిరక్షించాలి
- ఉజ్వలతో బాలికల అభ్యున్నతికి కృషి
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్



**మెదక్ జనవరి 24(సిరిన్యూస్) :** ఆడపిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరంగా ఉంటుందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా.మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... శనివారం గురుకుల పాఠశాల బాలికలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ..బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై క్రమం తప్పకుండ వివిధ శాఖల అధికారులను సమన్వయము చేస్తు.. ఉజ్వల అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆడపిల్ల లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ఉజ్వల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల కమిటీలను ఏర్పాటు చేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. అలాగే "బేటీ బచావో - డిజిటల్ హటావో" అనే సందేశంతో బాలికలను డిజిటల్ దుర్వినియోగం నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి బాలికకు విద్య అందించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు, ఆడపిల్లలకి గొప్ప హోదా ఉండాలన్నారు. మన జిల్లాలో అమ్మాయిలకె చదువు మీద ఎక్కువ ఆసక్తి ఉందని... ఇలాగే తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఒక్క చదువులోనే కాక... క్రీడల్లో, ఎన్ సిసి,సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపిల్లలు భాగస్వామ్యం అయ్యేల తల్లిదండ్రులు, ఉపాధ్యయులు దోహద పడాలన్నారు. వారికి సరైన నైపుణ్యలను అందిస్తే.. ఆకాశమే హద్దు గా వారి భవిష్యత్ సాగుతుందన్నారు సమాజంలో మహిళలు, ఆడపిల్ల ల మీద ఉండే సాంఘిక వివక్ష ను అరికట్టి. వారిప్రాధాన్యత గురించి అవగాహన పెంచడానికి అందరూ కృషి



చేయాలన్నారు డి డబ్ల్యూ ఓ హేమ భార్గవి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే సమస్యలను ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసే సౌకర్యాన్ని తెలంగాణ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకు వచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలికలు మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# బోడగట్టు గ్రామాన్ని అభివృద్ధే తమ లక్ష్యం

- సర్పంచ్ పట్లోళ్ల భూమిరెడ్డి



**టేక్మాల్ జనవరి 24: సిరి న్యూస్) :** ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ప్రజలకు ఉపయోగపడే పనుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని సర్పంచ్ భూమిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బోడగట్టు గ్రామంలో సర్పంచ్ పట్లోళ్ల భూమి రెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూమి రెడ్డి మాట్లాడుతూ, తనను గెలిపించి ఆశీర్వదించిన గ్రామస్తులందరికీ ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ పంచాయతీ అనేది కేవలం సర్పంచ్‌కో లేదా వార్డు సభ్యులకో పరిమితమైనది కాదని, అది గ్రామ ప్రజలందరికీ చెందుతుందని ఆయన ఈ గ్రామ సభ ద్వారా స్పష్టం చేశారు. గత పాలనలో ఉన్న అపోహలను తొలగిస్తూ, తమ సమస్యలను చెప్పుకోవడానికి ప్రజలు ఎవరూ వెనుకడుగు వేయకూడదని, గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామంలో ప్రతి వార్డులో నెలకొన్న వీధి దీపాలు, తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం చెత్త నిర్వహణ వంటి అంశాలను తక్షణమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న ప్రతి చిన్న సమస్యను గుర్తించి, వాటిని 100 శాతం పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని, ప్రజలు తమ వార్డుల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజలు చెప్పే ప్రతి ఫిర్యాదును నమోదు చేసుకునేందుకు పంచాయతీ కార్యదర్శి సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే అన్ని సమస్యలను నెరవేర్చే దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు. సర్పంచ్ ను ప్రజలు అడిగిన పలు ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చి, గ్రామ ప్రగతికి అందరి సహకారం అవసరమని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల మల్లమ్మ వార్డు సభ్యులు సాయ గౌడ్ లక్ష్మయ్య దుర్గా చారి సంగమ్మ వెంకయ్య గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీకాంత్ గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- రోగుల, చికిత్సల రికార్డులను సరిగ్గా నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నర్సాపూర్ జనవరి 24 (సిరి న్యూస్) :** రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష, మందులు అందజేసే గది, రోగుల వార్డ్ ను, మంచాలు టాయిలెట్స్, వాక్సినేషన్ ను రికార్డులను, సూచిక బోర్డును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలి ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటి దాకా ఎన్ని చేశారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధుల ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పశువులలో ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ పశు వైద్య శిబిరం

- పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య

**కౌడిపల్లి జనవరి 24 ( సిరి న్యూస్):** కంచనపల్లి గ్రామం, కౌడిపల్లి మండలంలో పశుసంవర్ధక శాఖ, డి. ల్. డి. ఏ భాగస్వామ్యంలో ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ , పశు వైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ సత్యం గౌడ్, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ యస్. వెంకటయ్య శనివారం* ప్రారంభించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు, అలాగే చూలు తనిఖీలు, లేగ దూడలలో, దుద్దేలలో నట్టల నివారణ, సాధారణ సమస్యలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్యం అందించడం జరిగింది. అలాగే జిల్లా పశు వైద్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ ఎదలో ఉన్న పశువులలో కృత్రిమ గర్భధారణ చేయడం వలన మేలు జాతి ఆడ పశువులను పుట్టించడం ద్వారా రైతు ఆర్థికంగా బలపడతాడని, చలికాలంలో పశువుల యాజమాన్యం గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం మెదక్ జిల్లా మొత్తం దసలవారీగా జరుగుతుందని, ప్రతి ఒక్క పాడి రైతు ఈ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల పశువైద్యాధికారిణి డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా, ఎన్ స్వప్న, ఏ ప్రియాంక. పశు వైద్య సిబ్బంది కిషన్ బాబు, వీరారెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, కవిత, రఘుపతి, శైలజ,పాడి రైతులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయాలలో
# పూజలు అన్నదానం

**కౌడిపల్లి జనవరి 24 ( సిరి న్యూస్):** మండల పరిధిలోని వెల్మకన్న, కంచనపల్లి ,కొట్టాల గ్రామాలలో శనివారం పురస్కరించుకొని ఆయా గ్రామాలలో ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెల్మకన్న ఆలయం వద్ద ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు, ఎన్నారై లండన్ కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద గొల్ల కాంతు కుటుంబ సభ్యులు కాంచనపల్లి ఆలయం వద్ద పట్లోరి మాధవి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# యువకుని ఆత్మహత్య

**తూప్రాన్ జనవరి 24 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పట్టణానికి చెంది న కనుకొల్ల గణేష్ అనె 15 సంవత్సరాల ఐటిఐ చదువుతున్న విద్యార్థి కడుపునొప్పి భరించలేక శనివారం రోజు తెల్లవారి జామున ఇంట్లో ఉరివేకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తూప్రాన్ లో చోటు చేసుకుంది గణేష్ తండ్రి సిద్ది రాములు కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స చేయించిన కడుపునొప్పి తగ్గకపోవడంతో ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన తూప్రాన్ ఎస్ఐ గంగరాజు విచారణ తరువాత పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు..

# ఆడపిల్లల హక్కులను పరిరక్షించాలి

**టేక్మాల్ జనవరి 24: సిరి న్యూస్) :** ప్రతి బాలికకు నాణ్యమైన విద్య భద్రత ఆరోగ్యం సమాన అవకాశాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పోచయ్య పిలుపునిచ్చారు. శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల సూరంపల్లి అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు పోషణ్ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో సర్పంచ్ పోచయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కిషోరబాల బాలికలకు జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గర్భిణీల స్త్రీలకు పండ్లు, పూలు అందజేసి ఆశీర్వదించారు. మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం,జరిగిందన్నారు.గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అరవింద్, ఎంఎల్ హెచ్ పి పృథ్వి అంగన్వాడీ టీచర్ అనురాధ, వెలుగు సంగం సభ్యులు సత్తమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

# డీఎస్ఓ రాజిరెడ్డికి ఉత్తమ సేవ అవార్డు




**మెదక్ ప్రతినిధి,జనవరి 24( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా సైన్స్ అధికారి (డిఎస్ఓ) రాజిరెడ్డి కి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. అక్షర ధాన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అక్షరమాల కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటి వంటి ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూషన్ లపై అవగాహన కొరకు ఐఐటి విద్యార్థులతో తెలంగాణలోని పది జిల్లాలలో ప్రతి జిల్లా నుండి పది ఉన్నత పాఠశాలల ఎంపిక చేయబడిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఐఐటి హైదరాబాద్,రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ భాగస్వామ్యం ఉంటుంది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి కృషిచేసిన జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డికి బెస్ట్ సర్వీసెస్ అవార్డును (ఉత్తమ సేవ అవార్డు)ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.గత సంవత్సరం ఆ కోచింగ్ లో పాల్గొని ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు పొందిన మాచవరం విద్యార్థిని శ్రీవల్లిక కు 3 వేల రూపాయల నగదు బహుమతిని ప్రశంసా పత్రమును అందజేయడం జరిగింది.